పాండవులు - అయిదూళ్ళు

పిల్లలూ, పాండవులు సంధి ప్రయత్నం చేసే కాలంలో దుర్యోధనుడిని ఐదు ఊళ్ళు ఇస్తే చాలు అని అడుగుతారు. గుర్తు ఉందా మీకు ? అయితే ఆ ఊర్ల పేర్లు చెప్పండి చూద్దాం.

గుర్తు రావటం లేదా...సరే అయితే , నేను చెపుతాను

- కుశ స్థలము
- వృక స్థలము
- వాసంతి
- వారణావతము
- ఏదయినా వేరే ఒక ఊరు

అయితే ఇవి ఆంధ్ర మహాభారతంలో చెప్పబడిన పేర్లు మాత్రమే అని, సంస్కృత భారతంలోని ఊర్ల పేర్లు వేరే అని పెద్ద వారు చెపుతారు. మరి సంస్కృత భారతంలోని ఊర్ల పేర్లు చూద్దామా...అవి

- అవి స్థలం
- వృక స్థలం
- మాకన్ది
- వారణావతము
- ఏదయినా వేరే ఒక ఊరు

కొంత మంది అవిస్థలంగా చెప్పబడిన ఊరే కుశస్థలం అని, అదే ఇంద్ర ప్రస్థం అని చెపుతారు. అది ఎంత మటుకు నిజమో తెలియదు.

అదర్రా పిల్లలూ , పాండవులు - అయిదూళ్ళ కథ

Keywords: pAnDavulu, ayidooLLu, aidu oorlu, aidu ooLLu, duryOdhanuDu, kuSa sthalamu, vRka sthalamu, vAsanti, vAraNAvatamu,Edayinaa vErE oka ooru, Andhra mahAbhaaratam, avi sthalam , vRka sthalam, mAkan&di, vAraNAvatamu, Edayinaa vErE oka ooru

చంద్రుడు - అమావాస్య - అమావాస్య పేరు

చంద్రుడికి స్వతఃసిద్ధమయిన తేజస్సు లేకపోవడంచేత, భూమి లాగానే సూర్యుడి కిరణాల వల్ల ప్రకాశవంతం అవుతూంటాడు. చంద్రుడు భూమి చుట్టూ, తన చుట్టూ తానే తిరుగుతూ ఉండటం చేత , చంద్రుడిలో ప్రకాశవంతంగా ఉండే భాగం అన్ని సమయాలలో కనపడదు. మనకు కనపడే వెలుతురు భాగాన్ని అనుసరించి చంద్రబింబం మనకి ఒకప్పుడు చిన్నదిగా, పెద్దదిగా కనపడుతూ ఉంటుంది. ఒక్కోసారి అసలు కనపడదు కూడా. ఈ కనపడకుండా ఉండే రోజులని అమావాస్య రోజులు అంటారు అన్న మాట.

చంద్రుడి ఎనిమిది రూపములు ఈ క్రింది విధంగా ఉన్నాయి

- అమావాస్య
- పూర్ణిమ
- శుద్ధ తదియ
- బహుళ తదియ
- శుద్ధ అష్టమి
- బహుళాష్టమి
- శుద్ధ ద్వాదశి
- బహుళ ద్వాదశి

అమావాస్య మొదలు 4 రోజులకి చంద్రబింబంలో నాలుగో వంతు కనపడుతుంది - ఇది శుద్ధ తదియ పోయి చవితి జరుగుతున్న కాలం

చంద్రబింబం సరిసగం కనపడుతూ ఉన్నప్పుడు, శుద్ధ సప్తమి గడిచి అష్టమి జరుగుతున్న కాలం

చంద్రబింబం పూర్ణంగా కనపడుతూ ఉన్నప్పుడు పూర్ణిమ తిథి అన్న మాట.

ఇక పూర్ణిమ తిథి నుంచి కృష్ణ పక్షం మొదలు అయ్యి - చంద్రుని కళాకాంతులు తగ్గుతూ అమావాస్య రోజులు వస్తాయి అన్న మాట.

ఇక్కడ ఒక చిన్న కథ చెప్పుకోవాలి - అసలు అమావాస్యకి ఆ పేరు ఎలా వచ్చింది అంటే

"అమావసువు" అనే ఒక పితృదేవత ఉండేవాడు. అతనికి ఇంద్రియ నిగ్రహం చాలా ఎక్కువ. "అచ్ఛోద" అనే ఒక ఆవిడ ఈ అమావసువుని ప్రేమించి, ఇతనిని లోబరుచుకోవాలి అని ప్రయత్నిస్తే, అది వ్యర్థం అయ్యింది. అమావసువు ఆమెని నిరాకరించి పంపించేసాడు.

ఈ సంగతి ఇతర పితృదేవతలకి తెలిసి, అతని నిగ్రహ శక్తికి మెచ్చి, అతడు "అచ్ఛోద"ని నిరాకరించిన దినం తమకు సుదినము అని నిశ్చయించుకుని అమావసువు పేరు శాశ్వతంగా నిలిచి ఉండాలి అని, ఆ రోజుకి "అమావాస్య" అని నామకరణం చేశారు.

అందుకని అమావాస్య, పితృదేవతలకి అత్యంత ఇష్టమయిన రోజు అయ్యింది అన్న మాట.

మరి "అచ్ఛోద"ని ఏం చేశారు అనుకుంటున్నారా? - ఆమెని మానవ లోకంలో "మత్స్యగంధి" గా పుట్టమని శపించారు. మత్స్యగంధి ఎవరో తెలుసు కదా - సత్యవతి అనే పేరు కల జాలరి పిల్ల.

ఈమెకి పరాశర మహర్షిద్వారా వ్యాస మహాముని కలిగాడు. తరువాత ఈమెని భీష్ముడి తండ్రి శంతనుడు పెళ్ళి చేసుకుని చిత్రాంగదుడిని, విచిత్రవీర్యుడిని కని మన మహాభారతానికి పునాది రాళ్ళు వేసారు అన్నమాట.

అదర్రా పిల్లలూ , చంద్రుడు - అమావాస్య - అమావాస్య పేరు కథ

Keywords:

- amAvAsya
- pUrNima
- Suddha tadiya
- bahuLa tadiya
- Suddha ashTami
- bahuLAshTami
- Suddha dwAdaSi
- bahuLa dwAdaSi
- amAvasuvu
- AchChOda
- Satyavati
- SantanuDu
- Vichitra vIryuDu
- chitrAngaduDu
- bhIshmuDu
- pitru dEvatalu

అష్టదిక్పాలకులు

- తూర్పు - ఇంద్రుడు
- ఆగ్నేయం - అగ్నిదేవుడు
- దక్షిణం - యముడు
- నైరృతి మూల - నిరృతి
- పశ్చిమం - వరుణుడు
- వాయువ్యం - వాయువు
- ఉత్తరం - కుబేరుడు
- ఈశాన్యం - ఈశానుడు

అష్టదిక్పాలకులు నివాసం ఉండే నగరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి

- ఇంద్రుడు - అమరావతి
- అగ్ని - తేజోవతి
- యముడు - సంయమని
- నిరృతి - కృష్ణగమన
- వరుణుడు - శ్రద్ధావతి
- వాయుదేవుడు - గంధవతి
- కుబేరుడు - అలకాపురి
- ఈశానుడు - కైలాసం

అష్టదిక్పాలకుల భార్యల పేర్లు

- ఇంద్రుడు - శచి
- అగ్ని - స్వాహా
- యముడు - శ్యామల
- నిర్‌ృతి - దీర్ఘాదేవి
- వరుణుడు - కాళిక
- వాయుదేవుడు - అంజన
- కుబేరుడు - చిత్రరేఖి
- ఈశానుడు - పార్వతి

అష్టదిక్పాలకుల వాహనాలు

- ఇంద్రుడు - ఐరావతం
- అగ్ని - తగరు
- యముడు - దున్నపోతు
- నిర్‌ృతి - నరుడు
- వరుణుడు - మొసలి
- వాయుదేవుడు - జింక, దుప్పి
- కుబేరుడు - అశ్వం
- ఈశానుడు - నంది

అష్టదిక్పాలకుల ఆయుధాలు

- ఇంద్రుడు - వజ్రాయుధం
- అగ్ని - శక్తి
- యముడు - దండ
- నిరృతి - కుంతం
- వరుణుడు - పాశం
- వాయుదేవుడు - ధ్వజం
- కుబేరుడు - కృపాణం, కత్తి
- ఈశానుడు - త్రిశూలం

keywords:
ashTadikpAlakulu
toorpu - indruDu
aagnEyam - agnidEvuDu
dakshiNam - yamuDu
nairRti moola - nirRti
paSchimam - varuNuDu
vaayuvyam - vaayuvu
uttaram - kubEruDu
eeSAnyam - eeSAnuDu
nagarAlu
amarAvati
tEjOvati
sam yamani
kRshNagamana
SraddhAvati
gandhavati
alakaapuri
kailaasam
bhAryala pErlu
Sachi
swaahaa
SyAmala

deerghAdEvi
kaaLika
anjana
chitrarEkhi
pArvati
vaahanAlu
airAvatam
tagaru
dunnapOtu
naruDu
mosali
jinka, duppi
aSwam
nandi
aayudhaalu
vajrAyudham
Sakti
danDa
kuntam
pASam
dhwajam
kRpANam, katti
triSUlam

అష్టావక్రుడు

అష్టావక్రుడి కథ విష్ణు పురాణంలో చెప్పబడింది అని పెద్దలు చెప్పగా విన్నాను. అష్టావక్రుడి తల్లిదండ్రులు ఉద్దాలక మహర్షి చెల్లెలు అయిన సుజాత, మరియు ఏకపాద మహర్షి.

ఏకపాద మహర్షుల వారు చాలా మంది శిష్యులకి విద్యాబోధ చేస్తూ ఉండేవారు. ఐతే వారు బాగా విజ్ఞానవంతులు కావాలి అని కొంచెం కఠినంగా ఉండేవాడు అన్న మాట. మధ్య మధ్యలో శిక్షగా శిష్యులని విరామం లేకుండా చదివిస్తూ ఉండేవాడు.

ఒక రోజు, సుజాత ఏకపాదులు భోజనం చేసి విశ్రాంతిగా కూర్చుని మాట్లాడుకుంటూ ఉండగా సుజాత గర్భస్థ శిశివు ఏకపాదుడితో " మీరు శిష్యులని విరామం లేకుండా చదివించడం వల్ల, వారికి అన్నపానాదులు మరియు విశ్రాంతి కరువై చాలా బాధ పడుతున్నారు" అని అన్నాడు. అది విన్న ఏకపాదుడికి సర్రున కోపం వచ్చి "నాకే బుద్ధులు చెపుతావా ? నువ్వు అష్టవంకరలతో జన్మించు గాక" అని శపించాడు.

ఆ రోజుల్లో వరుణ పుత్రుడు అయిన వంది అనే వాడు తనను శాస్త్ర వాదంలో గెలిచేవాడు లేడు అని విఱ్ఱవీగుతూ, తనను గెలిచిన వాడికి అపార ధన రాశులు ఇస్తానని, ఓడిపోతే తనతో వాదించి ఓడిపోయిన పండితులని తన గృహంలో జలదిగ్బంధంలో ఉంచుతానని చాటింపు వేయించాడు.అలా చాలా మంది పండితులు ధనం కోసం ఆశపడి వెళ్ళి వంది - వరుణుడి గృహంలో జల బందీలు అయిపోయారు.

ఇది విన్న ఏకపాదుడు వందిని ఓడించి అతని నుంచి ధనం తెచ్చుకోవాలి అని బయలుదేరి వెళ్ళి, అక్కడి వాదంలో ఓడిపోయాడు. ఇంకే ముంది వంది, ఏకపాదుడిని జలదిగ్బంధంలో పడేసాడు.

సరే ఆ సంగతి అలా ఉండగా ఇక్కడ సుజాత అష్టావక్రుడికి జన్మనిచ్చింది. మేనమామ ఉద్దాలకుడినే తన తండ్రిగా భావించేవాడు అష్టావక్రుడు. ఉద్దాలకుడికి ఒక కుమారుడు ఉండేవాడు. అతని పేరు అశ్వకేతు.

ఈ అశ్వకేతు ఒక రోజు చిన్నతనం వల్ల తెలీక, తన తండ్రి ఉద్దాలకుడి ఒళ్ళో కూర్చుని ఉన్న అష్టావక్రుడిని కిందకి తోసేసి, "మా నాన్న ఒళ్ళో ఎందుకు కూర్చున్నావు - పోయి మీ నాన్న ఒళ్ళో కూర్చో పో" అన్నాడు. అష్టావక్రుడు ఏడుస్తూ పోయి తన తల్లి సుజాతని "అమ్మా, నాకు నాన్న ఎవరు" అని అడిగాడు. సుజాత, ఏకపాదుడు - వంది వృత్తాంతం చెప్పింది.

అప్పుడు అష్టావక్రుడు జనకరాజ సభకి వెళ్ళి, వందితో శాస్త్రసంవాదంచేసి అతని ఓడించాడు. వంది సిగ్గుతో చితికి పోయి అపారమయిన ధనంతో పాటు నీకు ఇంకా ఏమి కావాలో కోరుకో అని అడగగా, జలదిగ్బంధంలో ఉన్న తన తండ్రి సహా అందరినీ విడిచిపెట్టు అని కోరి, తన తండ్రి ఏకపాదుడిని తీసుకుని తన ఆశ్రమానికి వెళ్ళిపోయాడు.

అదీ పిల్లలూ మన అష్టావక్రుల వారి కథ

Keywords: ashTAvakruDu, EkapAda maharshi, sujAta, uddAlaka maharshi, aSwakEtu, vishNu purANam, vandi, varuNuDu, jala digbandhanam

అష్ట వసువులు

పిల్లలూ ఇప్పుడు అష్ట వసువుల పేర్లు ఏమిటో చూద్దామా?

- ఆపుడు
- ధ్రువుడు
- సోముడు
- ధరుడు
- అనిలుడు
- అనలుడు
- ప్రత్యూషుడు
- ప్రభాసుడు

ఈ అష్ట వసువుల కథ ఒకటి చెప్పుకుందాం ఇక్కడ.

వశిష్ఠ మహాముని ఆశ్రమంలో నందిని అనే దివ్య శక్తులు గల గోమాత ఉండేది. ఆ గోక్షీరం తాగిన వాళ్ళకి జరామరణాలు ఉండవు అని అందరూ చెప్పుకునేవారు.

ఈ సంగతి విన్న ప్రభాసుడి భార్య అయిన యోగసిద్ధి , ఈ అష్టవసువులందరినీ ప్రేరేపించి నందినిని అపహరించేటట్టు చేసింది. ఇది తెలుసుకున్న వశిష్ఠ మహాముని కోపంతో భూలోకంలో పుట్టండి అని శపించాడు. వారు అంతా బిక్క మొహాలు వేసుకుని బయలుదేరారు.

సరే ఇది అలా ఉండగా ఇక్ష్వాకు వంశపు రాజులలో పేరు పొందిన మహాభిషుడు ఇంద్ర సభలో ఉన్నప్పుడు గంగాదేవి పైట జారగా మోహావేశంతో చూస్తూ ఉండగా, అది గమనించిన బ్రహ్మ మహాభిషుడిని మానవుడిగా జన్మించమని శపించాడు.

ఈ మహాభిషుడే శంతన మహారాజు.గంగాదేవి కూడా మహాభిషుడితో ప్రేమలో పడి భూమికి వచ్చింది.

గంగ అలా భూలోకానికి ప్రయాణం అవుతూండగా, ఈ బిక్క మొహాలు వేసుకున్న అష్ట వసువులు ఎదురు పడి "అమ్మా - మాకు నువ్వే శాపవిమోచనం కలిగించాలి. మమ్మలని నీ కుమారులుగా పుట్టనివ్వు. పుట్టగానే మమ్మల్ని నీళ్ళలో పడవేసి , మా మానవ జీవితాన్ని హరించి మాకు తిరిగి పుణ్యలోక ప్రాప్తి కలిగించు" అని వేడుకున్నారు.

గంగ దానికి ఒప్పుకుంది, కాని ఒక షరతు పెట్టింది. ఒక్క కొడుకుని మాత్రం చంపను. నాకు ఒక దీర్ఘాయుష్మంతుడయిన మహాబలశాలి, అతిలోక వీరుడు అయిన కొడుకుని చూసుకోవాలి అని ఉంది. దానికి మీలో ఎవరు ఒప్పుకుంటారో చెప్పండి అని అన్నది.

అప్పుడు ఎనిమిదవ వసువు అయిన ప్రభాసుడిని ఆ పనికి ఒప్పించారు మిగిలిన వారు. అతనే కురు పితామహుడు అయినటువంటి దేవవ్రతుడు లేక భీష్ముడు.

అదర్రా పిల్లలూ అష్ట వసువుల కథ.

Keywords: ashTa vasuvulu, ashTavasuvu, ashTa vasuvu, SantanuDu, gangA dEvi, brahma, indra sabha, mOham, mOhAvESam, dEvavratuDu, bhIshma pitAmahuDu, vaSishTa muni, nandini gOvu

అశ్వనీ కుమారులు



అశ్వనీ కుమారులు ఎవరో కాదు - మన దేవతలకు వైద్యులు. దేవశిల్పి అయిన త్వష్ట తన కూతురు సరణ్యుని సూర్యుడికి ఇచ్చి వివాహం చేశాడు. అయితే ఆమె మన సూర్య భగవానుడి ప్రకాశాన్ని తట్టుకోలేక , తన రూపం లాటి రూపం కలిగిన మరో స్త్రీని సూర్యుడి వద్ద ఉంచి , తను ఆడ గుఱ్ఱం రూపు ధరించి వెళ్ళిపోయింది. కొద్ది రోజులకి సూర్యుడు తనతో ఉన్న స్త్రీ నిజమయిన భార్య కాదు అని తెలుసుకుని , తను కూడా మగ గుఱ్ఱం రూపు ధరించి ఆ ఆడగుఱ్ఱం వెంట పడ్డాడు. అప్పుడు వారు ఇద్దరికీ అశ్వనీ కుమారులు జన్మించారు అన్న మాట.

వీరు కవలలు, అతిలోక సుందరులు, ఎక్కడికి అయినా ఇద్దరూ కలిసే వస్తారు అన్న మాట. అసలు వీరికి వైద్య విద్య ఎలా అబ్బింది అనుకుంటున్నారా ?

బ్రహ్మదేవుడు వైద్య విద్య సారాన్ని దక్ష ప్రజాపతికి బోధిస్తే, అతను అశ్వినీ కుమారులకి బోధించాడు. వీరిని దేవేంద్రుడు తన స్వర్గలోక ఆస్థాన వైద్యులుగా నియమించాడు.

వీరి వద్ద నుంచి ధన్వంతరి ఈ విద్యని గ్రహించి మన భారతీయ వైద్యానికి పునాది వేసాడు అని వినికిడి. ఇలా మానవాళికి సహాయం చెయ్యటం నచ్చని ఇంద్రుడి కోపానికి గురి అయ్యి యజ్ఞ హవిస్సులో భాగం లేకుండా పోయింది. కాని చ్యవన మహర్షి తన తపఃశ్శక్తితో ఇంద్రుడిని శాంతింపచేసి వీరికి హవిస్సులో భాగం ఇప్పించేటట్టు చేశాడు అన్న మాట.

వీరు వైద్య సంబంధమయిన ఎన్నో అద్భుతమయిన శస్త్ర చికిత్సలు, ప్రక్రియలు చేశారు అని మన పురాణాలు పేర్కొంటున్నాయి.

మచ్చుకి కొన్ని:

- చ్యవనుడి ముదుసలి రూపం పోగొట్టి పడుచువాడిగా చేశారు.
- ప్రమాదంలో తొడ పోగొట్టుకున్న "విశ్వల"కు ఇనప తొడ అమర్చారు
- చూపు పోయిన గష్వ్యడికి పోయిన కన్నులు అమర్చారు
- చూపు పోయిన ఉపమన్యుడికి తిరిగి చూపు ప్రసాదించారు
- తల వేరు పడిపోయిన దధ్యక రుషికి గుఱ్ఱపు తల అమర్చి బతికించిన ఘనత వీరిదే
- శ్యావుడు అనే రుషి మూడు తునకలు అవగా, అతనిని బతికించిన ఘనత కూడా వీరిదే.

పాండురాజు యొక్క భార్య మాద్రి వల్ల వీరికి నకుల , సహదేవులు జన్మించారు.

అదర్రా పిల్లలూ అశ్వినీ కుమారుల కథ.

Keywords: aSwinI kumArulu, sUrya bhagavanuDu, saraNyu, chyavanuDu, gashvuDu, SyAvuDu, upamanyu, pAnDu rAju, mAdri, nakula sahadEva, dadhyaka, viSwala, brahma, indra, dhanvantari

పురాణాలలో చక్రవర్తుల పేర్లు

మన పురాణాలలో ఎప్పుడో ఒకప్పుడు చక్రవర్తుల గురించి వినే ఉంటాము కదా..వారి పేర్లు ఏమిటో ఇప్పుడు చూద్దామా?

హరిశ్చంద్ర చక్రవర్తి
నల చక్రవర్తి
పురుకుత్స చక్రవర్తి
పురూరవ చక్రవర్తి
సగర చక్రవర్తి
శిబి చక్రవర్తి
అంబరీష చక్రవర్తి
గయ రాజ చక్రవర్తి
పృథు రాజ చక్రవర్తి
యయాతి చక్రవర్తి
శశిబిందు చక్రవర్తి
మాంధాత చక్రవర్తి
భగీరథ చక్రవర్తి
దుష్యంత చక్రవర్తి
భరత చక్రవర్తి
దిలీప చక్రవర్తి
రావణ చక్రవర్తి

కార్తవీర్యార్జున చక్రవర్తి
రంతిదేవ చక్రవర్తి
నహుష చక్రవర్తి
ఇంద్ర్యుమ్న చక్రవర్తి

మీకు ఇంకా తెలిసిన చక్రవర్తుల పేర్లు ఏమన్నా ఉంటే పంపించండి.
సంతోషంగా ఇక్కడ పొందుపరుస్తాను

మీ వంశీ

రావణాసురుడి దశకంఠాలు

పిల్లలూ రావణాబ్రహ్మకి పది తలకాయలు, ఇరవై చేతులు అని మీకు తెలుసు కదా. అసలు ఆ పది తలకాయలు ఎలా వచ్చినాయో తెలుసా మీకు ?

విష్ణుమూర్తి నృసింహావతారం ఎత్తి హిరణ్య కశిపుడిని చంపుతున్నప్పుడు ఆయనతో హిరణ్యకశిపుడు " నీవు మోసంతో స్తంభములో నుంచి వచ్చి ఇరవై గోళ్ళతో నన్ను చంపుతున్నావు. నీకు ఇది న్యాయమా?" అని అడుగుతాడు.

దానికి విష్ణుమూర్తి ఏమన్నాడో తెలుసా ? "సరే వచ్చే జన్మలో నీకు ఇరవై చేతులు, పది తలకాయలు ప్రసాదిస్తాను. నేను సామాన్య మానవుడిగా రెండు చేతులతో పుట్టి నిన్ను వధిస్తాను" అని చెప్పాడు. అందుకే రావణాసురుడికి దశకంఠాలు ఉన్నాయి.

అదర్రా పిల్లలూ మన రావణాబ్రహ్మకి దశకంఠాలు ఎలా వచ్చాయో ఇప్పుడు తెలిసింది కదా.

Keywords: daSakanTha, rAvaNA brahma, ravaNAsuruDu, daSakanThuDu, narasimha avatAram, hiraNyakaSipuDu,

జయ విజయులు

జయ విజయులు వైకుంఠంలో శ్రీ మహా విష్ణువు ద్వార పాలకులుగా ఉండేవారు. ఒక రోజు సనక సనందాది మునులు విష్ణు దర్శనానికి రాగా , శ్రీ మహా విష్ణువు ఇతర పనులలో మునిగి పోయి ఉన్నారు అని కారణం చెప్పి, వారిని లోనికి పోకుండా అడ్డగించారు.

దాంతో సనక మహర్షి కోపోద్రిక్తుడు అయి జయ విజయులని వైకుంఠ లోక ప్రాప్తి లేకుండా భూలోకంలో అసురులుగా మూడు జన్మలెత్తి జీవించమని శపించాడు. శ్రీ మహా విష్ణువు కూడ మునులను అడ్డగించినందుకు నొచ్చుకున్నాడు.

శాపవిమోచన మార్గం తెలియచేయమని జయ విజయులు ప్రాధేయపడగా - శ్రీ మహా విష్ణువు మూడు అవతారాలు ఎత్తి , వీరిని హత మారుస్తాడు అని, అప్పుడు తిరిగి వీరికి వైకుంఠ లోక ప్రాప్తి కలుగుతుంది అని తెలవిచ్చాడు.

ఆ శాప ప్రకారం మొదటి జన్మలో కశ్యప మహర్షి, అదితి సంతానం హిరణ్యాక్ష, హిరణ్య కశిపులుగా జన్మించారు. విష్ణువు వరాహ అవతారం ఎత్తి హిరణ్యాక్షుడిని, నరసింహ అవతారం ఎత్తి హిరణ్య కశిపుడిని సంహరించాడు.

రెండవ జన్మలో విశ్రావసు, కేశిని (కైకసి) సంతానం రావణ కుంభకర్ణులుగా జన్మించారు. విష్ణువు రామావతారం ఎత్తి వీరి రెండో జన్మ అంతం చేసాడు.

మూడవ జన్మలో ఛేది దేశ రాజు అయిన దామఘోషుడు, అతని భార్య శ్రుతశ్రవ సంతానం శిశుపాలుడిగా, కరూష రాజ్య పాలకుడు వృద్ధశర్మ, శ్రుతదేవ సంతానం దంతవక్త్రుడిగా జన్మించారు. విష్ణువు శ్రీకృష్ణావతారం ఎత్తి వీరిని సంహరించి శాప విముక్తులని చేసాడు.

అలా మూడు జన్మలు అసురులుగా జన్మించి, ఆ మహావిష్ణువు చేతిలో హత మారి తిరిగి వైకుంఠ లోకానికి చేరుకుని ద్వార పాలకులుగా తిరిగి విధి నిర్వాహణ చేయసాగారు.

అదర్రా పిల్లలూ , జయ విజయుల కథ

Keywords:
Jaya vijayulu
Jaya vijaya
SrI mahA vishNuvu
rAmAvatAram
krishNAvatAram
sanaka sanandAdi munulu
vaikunTham
dwAra pAlakulu
hiraNyAksha
hiraNyakaSipuDu
rAvaNa
kumbha karNa
SiSupAla
dantavaktra
chEdi dESa rAju
kaikasi
viSrAvasu
kESini

నైమిశారణ్యం

మన పురాణాలలో నైమిశారణ్యం అనే ప్రదేశం చాలా ప్రసిద్ధ మయిన, ప్రముఖ మయిన స్థలంగా పేర్కొనబడింది. ఇప్పటికీ మనం పూజలు చేస్తున్నప్పుడు, సూతుడు శౌనకాది మునులకు చెప్పిన విధం అని చదువుకుంటూ ఉంటాము. ఇవి అన్నీ జరిగినవి ఈ నైమిశారణ్యంలోనే. పైగా వ్యాస మహా ముని శౌనకాదులకు పదునెనిమిది పురాణాలు చెప్పిన స్థలం కూడా ఇదే.

ప్రస్తుతం ఈ ప్రదేశం కాన్ పూర్ పట్టణానికి 160 కిలో మీటర్ల దూరంలో "నీం సార్" అనే పేరుతో పిలవబడుతూ ఉంది. ఇక్కడ గోమతీ నది ప్రవహిస్తూ ఉంటుంది.

ఒక చిన్న పురాణ కథ ఇక్కడ చెప్పాలి. పూర్వం కలిదోషానికి భయంతో భీతావహులయిన మహర్షులు, విష్ణుమూర్తిని కలిదోషరహిత మయిన స్థలం చూపించమని ప్రార్థించారు అట. అప్పుడు శ్రీ మహావిష్ణువు, తన సుదర్శన చక్రాన్ని భూలోకం మీదకి వదలి "ఇది ఎక్కడ పడుతుందో అక్కడ కలి ప్రభావం ఉండదు" అని చెప్పాడట. అలా సుదర్శన చక్రం పడిన ప్రదేశమే మన నైమిశారణ్యం అయ్యిందన్న మాట.

ఇంకో చిన్ని కథ. వసిష్ఠుని ఆజ్ఞానుసారం శ్రీరాములవారు అశ్వమేధ యాగం చేసారు అట. ఆ యజ్ఞానికి సంబంధించిన భస్మాలు కూడా అక్కడ ఉన్నాయి అని ప్రతీతి.

ఈ నైమిశారణ్యంలో "పంచ ప్రయాగ" అనే ఒక సరస్సు ఉంది. ఇందులో స్నానం చేస్తే సకల పాపాలు పోయి గొప్ప పుణ్యం లభిస్తుంది అని హిందువుల విశ్వాసం. దీనికి సమీపంలోనే "అక్షయ వటం" ఉంది. దీనినే "కల్ప వృక్షం" అని కూడా వ్యవహరిస్తారు.

ఇక్కడ ఒక సరస్సు ఒడ్డున "అన్నపూర్ణ - విశ్వనాథుల" మందిరం ఒకటి ఉంది. "దశాశ్వమేధం" అని ఒక దేవాలయం కూడా ఉంది. ఇందులో పంచదేవుల విగ్రహాలు ఉన్నాయి. ఇవి అన్నీ కాక "మార్కండేయాశ్రమం" "వ్యాస సరోవరం" "గంగోత్రి సరోవరం" చుట్టుపక్కల చూడతగిన ప్రదేశములు.

Keywords: neemsaar, nImsAr, naimiSAraNyam, gOmati sarOvaram, SrI rAm, aSwamEdha yAgam, annapUrNa, viSwanAtha, kalpa vruksham, kalpa vriksham, kalpavRxam, mArkanDEyASramam, vishNu, kali, kalki, vyAsa sarOvaram

నక్షత్రకుడు

హరిశ్చంద్ర కావ్యంలోని ఈ పాత్ర మహాకవి గౌరన సృష్టి. నక్షత్రకుడు విశ్వామిత్రుని శిష్యుడు. హరిశ్చంద్రుని నుండి ధనం వసూలు చేసుకోవటానికి ఈ నక్షత్రకుడిని నియోగిస్తాడు.

భార్యని, పుత్రుడినీ వెంటబెట్టుకుని, కట్టుబట్టలతో రాజ్యాన్ని వదిలి బయలుదేరిన హరిశ్చంద్రుని వెంట ఉండి నానా రకాలుగా బాధిస్తాడు. అరణ్యాలలో వాళ్ళు అలసిపోయి కూర్చుని ఉంటే నడవమని బలవంతం చెయ్యటం, వాళ్ళు నడుస్తూ ఉంటే తనకి అలసటగా ఉంది అని కూర్చోవటం, ఆకలి, దాహం అని ఊరికే గడియ గడియకీ మొండిగా బాధించటం, హరిశ్చంద్రుని కొడుకుని చంకలో నుంచి దింపి తనని ఎత్తుకోమనటం లాంటివి చేసి విపరీతంగా విసిగించి బాధలు పెడతాడు.హరిశ్చంద్రుడి వద్ద నుంచి ధనం వసూలు చేసుకోవటానికి అతని చేత , భార్యా పిల్లలని అమ్మించి, చివరికి హరిశ్చంద్రుని కూడ అమ్మేసి తనకి రావలసిన ధనం వసూలు చేసుకునే అతి కర్కోటక పాత్ర ఇది.

ఇప్పటికీ మన తెలుగు దేశంలో మహా మొండివాళ్ళని "నక్షత్రకుడు" అని పిలవటం కద్దు.అదండి మన నక్షత్రకుడి సంగతి....గౌరన గారు ఈ పాత్రని కలకాలం నిల్చి పోయేటట్టు సృష్టించారు.

Keywords: nakshatrakuDu, hariScandruDu, viSwAmitruDu, rAjyam, kaTTu baTTa, mahA kavi, gaurana, hariSchandra kAvyam

పూతన

కంసుడు తన మంత్రులు చెప్పిన విధంగా శిశుహత్యలతో కనిపించిన శిశువునల్లా నిర్మూలిస్తూ పోతున్నాడు. ఆ ప్రయత్నానికి సిద్ధహస్తురాలు, బాల ఘాతకి అయిన పూతనకు ఈ కార్యాన్ని అప్పగించారు. పల్లె పల్లెకు తిరుగుతూ, ఇంటింటికీ పోయి ఎక్కడ శిశువు కనపడితే అక్కడికక్కడే మట్టు పెట్టమని పూతనకి రాజాజ్ఞ జారీ అయ్యింది.

అలా ఆ ఆజ్ఞని శిరసావహించి, కనిపించిన శిశువునల్లా చంపుతూ చివరకి గోకులం చేరింది. నందుడి ఇంటి సమీపానికి రాగానే దాని చెవులకి శిశురోదనలు వినపడ్డాయి. వెంటనే తన కామరూప విద్యతో సర్వాంగ సుందర స్త్రీ మూర్తిగా వేషం ధరించి నందుడి ఇంట్లోకి వచ్చి చూసింది.

అక్కడ మన చిన్ని కృష్ణుడు ఉయ్యాలలో ఊగుతూ ఆటలు ఆడుకుంటున్నాడు. ఏదో అలికిడి కావటంతో యశోద అక్కడికి వచ్చి ఈ పూతనని చూసి "ఎవరమ్మా నువ్వు ? ఇక్కడికి తారట్లాడుతున్నావు, ఏం కావాలి నీకు?" అని అడిగింది. దానికి పూతన " అమ్మా, నేను కూడా బాలింతనే, నా బిడ్డ లేడు కనక మీ ఈ చిన్నారి బిడ్డలో నా బిడ్డని చూసుకుని సంతోషపడదాము అని వచ్చాను" అంది.యశోదమ్మ పాపం అమాయకురాలు అవ్వటం వల్ల అది నిజమే అనుకుని నమ్మి కృష్ణుడిని ఆ పూతన దగ్గర వదిలి తన పని పూర్తి చేసుకోవటానికి లోపలికి వెళ్ళింది.

ఇక పూతన ,"అహా, భలే సమయం దొరికింది" అని తన పాలిండ్ల నిండా కాలకూట విషం పూసుకుని చిన్ని కృష్ణుడిని పాలు పట్టటానికి తన ఒడిలోకి తీసుకుంది.

చిన్ని కృష్ణుడు కాళ్ళు ఝాడిస్తూ, చేతులు ఊపుతూ, బోసినవ్వులతో గుక్క మీద గుక్క పాలు తాగుతూనే ఉన్నాడు. పూతన " ఇదేమి వింత , ఇంత కాలకూట విషం కూడా పని చెయ్యట్లేదు" అని బాల కృష్ణుడితో "ఇక చాలు, తాగింది చాలు, వదులు" అని గట్టిగా వదిలించుకుందాము అని చూస్తే కృష్ణుడు వదిలి పెడితేనా ? అలా ఒక్కో గుక్కతో ఒక్కో ప్రాణాన్ని హరించి వేసాడు.

పూతన చావు కేక పెట్టి హరీ మంది. వెంటనే దాని కామరూపం పోయి నిజ రాక్షస రూపం బయటపడింది. పూతన అరచిన అరుపులకి అటు యశోద, ఇటు రోహిణి, గోపాలురు, గోపికలు అందరు పరుగున వచ్చి చూడగా ఏముంది ? ఆ భయంకర మయిన రాక్షసి శరీరం మీద బాల కృష్ణుడు నవ్వుతూ ఆడుకుంటూ కనపడ్డాడు. అందరూ ఆశ్చర్యపోయారు...

అదర్రా పిల్లలూ - పూతన అనే రాక్షసిని మన కృష్ణభగవానుడు ఎలా మట్టుపెట్టాడో ఇప్పుడు తెలిసిందా?



Keywords: gOpala krishNuDi lIlalu, bAla krishNuDi lIlalu, rAkshasi poothana, pUtana, rakkasi , rAkAsi pUtana, chinni kRshNuDu, cinni krishNuDu

పురాణములు

పురాణములు మొత్తము పద్ధెనిమిది.

1) మత్స్య పురాణము
2) మార్కండేయ పురాణము
3) భాగవతము
4) భవిష్య పురాణము
5) బ్రహ్మాండ పురాణము
6) బ్రహ్మవైవర్త పురాణము
7) బ్రహ్మ పురాణము
8) వరాహ పురాణము
9) వామన పురాణము
10) విష్ణు పురాణము
11) వాయు పురాణము
12) అగ్ని పురాణము
13) నారసింహ పురాణము
14) పద్మ పురాణము

15) లింగ పురాణము
16) గరుడ పురాణము
17) కూర్మ పురాణము
18) స్కాంద పురాణము

మరికొంచెం విస్తృతంగా పరిశోధించి వీటి సంబంధించిన
విశేషవివరాలు త్వరలో మీ ముందుకు తీసుకుని రావటానికి
ప్రయత్నిస్తాను.

www.maganti.org
Vamsi M Maganti
contact@maganti.org

సముద్ర మథనం - విశేష వస్తువులు



దేవ దానవులు కలిసి సముద్ర మథనం చేసిన సమయంలో బయలు పడిన విశేష వస్తువులు ఏమిటో మీకు తెలుసా పిల్లలూ ?

అవి ఏమిటో ఇప్పుడు చూద్దామా ?

మొదటగా హాలాహలం బయలు పడింది. శంభో శంకరుడు దానిని తన కంఠంలో నిలిపి జగతిని రక్షించాడు.

తరువాత "సుర" బయలుపడింది. దానిని దేవతలు తీసుకుని "సురలు" అనే నామం సార్ధకం చేసుకున్నారు. దైత్యులు దానిని తిరస్కరించడం వల్ల వారికి "అసురలు లేక అసురులు" అన్న పేరు సార్ధకం అయ్యింది అన్న మాట.

మూడవదిగా "ఉచ్చైశ్రవం" అనే దివ్య శక్తులు కల అశ్వం బయలుపడింది. దానిని ఇంద్రుడు తన ఆస్థిగా చేసుకున్నాడు.

నాలుగవదిగా "కౌస్తుభం" బయల్పడింది. అది విష్ణుమూర్తి కి అలంకారంగా మారింది

ఐదవ వస్తువుగా "చంద్రుడు లేక సోముడు" ఉద్భవించాడు.

ఆరవ వస్తువుగా "ధన్వంతరి" చేతిలో అమృత కలశంతో ఉద్భవించాడు. దీని కోసమే సురలు , అసురలు పోట్లాడుకోవటం మొదలుపెట్టగా విష్ణు మూర్తి మోహినీ అవతారం ధరించి , అమృతం దేవతలకు దక్కేటట్టు చేశాడు.అక్కడి నుంచి వీరి మధ్య బద్ధ శత్రుత్వం మొదలు అయ్యింది అన్న మాట.

ఏడవ వస్తువుగా "మహాలక్ష్మి" ఉదయించింది

ఎనిమిదవ వస్తువుగా "అప్సరసలు" ఉద్భవించారు

తొమ్మిదవ వస్తువుగా "సురభి లేక కామధేనువు" ఉద్భవించింది. ఈ కామధేనువు కోరిన వరాలన్నిటిని అనుగ్రహించే అపరిమితమయిన దివ్యశక్తి గల గోమాత.

పదవదిగా "పారిజాత వృక్షం" ఉద్భవించింది

పదకొండవదిగా "ఐరావతం" ఉద్భవించింది

పన్నెండవదిగా " దివ్య ఛత్రం" ఉదయించింది. దీనిని వరుణుడు తనదిగా చేసుకున్నాడు.

పదమూడవదిగా " దివ్య కుండలాలు" ఉదయించాయి. ఇంద్రుడు వీటిని అదితికి ఇచ్చాడు.

పదునాల్గవదిగా "ధవళాశ్వం" ఉదయించింది. దీనిని సూర్యుడు గ్రహించాడు.

పదిహేనవదిగా "దివ్య ధనస్సు" ఉదయించింది. దీనిని విష్ణు మూర్తి గైకొన్నాడు.

పదహారవదిగా " దివ్య శంఖం" ఉదయించింది. దీనిని విష్ణు మూర్తి గైకొన్నాడు

పదిహేడవదిగా "తులసి వృక్షం" ఉదయించింది.

పదునెనిమిదవదిగా " జ్యేష్ఠా దేవి" ఉద్భవించింది

పంతొమ్మిదవదిగా "నిద్రా దేవి" ఉదయించింది.

ఈపై విశేషాలు అన్నీ వివిధ రకాల పురాణ కథలలో నుంచి సంకలనం చేయబడ్డాయి.

Keywords: dEvatalu, dAnavulu, daityulu, kaustubham, vishNu mUrti, ucchaiSravam, chandruDu, sOmuDu, jyEsThA dEvi, nidrA dEvi, tulasi vRksham, tulsai vriksham, tulasi chettu, laxmI dEvi, kunDalamulu, kunDalaalu, airAvatam, pArijAta vruksham, pArijAta vriksham, pArijAta chettu, kAmadhEnuvu, surabhi, sura, asurulu, asuralu, surulu, suralu, SivuDu, hAlAhalam, dhanvantari, aditi, dhanussu, dhavaLASwam, mOhinI avatAram, amrutam, amritam

అష్టాదశ పురాణములలో ఉన్న శ్లోకాల సంఖ్య

అష్టాదశ పురాణములలో ఉన్న శ్లోకాల సంఖ్య ఈ క్రింది విధంగా ఉన్నది. వీటి సంఖ్య గురించి చాలా విభేదాలు ఉన్నాయి అని చరిత్రకారులు చెపుతున్నారు కాని, ప్రస్తుతానికి నేను సేకరించగలిగిన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

మత్స్య పురాణము	14,000
భవిష్య పురాణము	14,500
మార్కండేయ పురాణము	9,000
బ్రహ్మవైవర్త పురాణము	18,000
బ్రహ్మాండ పురాణము	12,000
భాగవతము	18,000
బ్రాహ్మ పురాణము	10,000
వామన పురాణము	10,000
ఆగ్నేయ పురాణము	10,600
వాయువ్య పురాణము	23,000
నారదీయ పురాణము	23,000
గరుడ పురాణము	19,000
పద్మ పురాణము	55,000
కూర్మ పురాణము	17,000
వరాహ పురాణము	24,000
స్కాంద పురాణము	81,000
	======
	3,58,100

మొత్తం సంఖ్య అక్షరాలా **3,58,100** శ్లోకాలు. నిజ సంఖ్య ఎంతో మనకు తెలియదు.

ఈ లెఖ్ఖన చూస్తూ పోతే మనకు తెలియనివి, కాలగర్భంలో కలిసిపోయినవి, ఊహకు కూడా అందని శ్లోకాలు ఎన్ని ఉన్నాయో అని అనిపిస్తుంది.

మీకు తెలిసిన ఇతర విశేష వివరాలు పంపించమని విన్నపము.

మీ వంశీ

Keywords: purANamulalO SlOkAla sankhya, SlOkamulu, SlokAlu, ashTAdaSa purANamulu, purANamulu, matsya, kUrma, varAha, skAnda, brahma, brahma vaivarta, nAradIya, AgnEya, vAyuvya

సుదర్శన చక్రం

పిల్లలూ మీరు సుదర్శన చక్రం పేరు వినే ఉంటారు కదా..అది శ్రీ మహావిష్ణువు వారి ఆయుధం. దానితో ఆయన దుష్ట శిక్షణ చేస్తూ ఉంటాడు. కానీ అది ఆయన వద్దకి ఎలా వచ్చిందో తెలుసా ? అది శివ ప్రసాదితం.

సరే ఆ కథ ఏమిటో ఇప్పుడు చూద్దామా ?



విష్ణుమూర్తి ప్రతీ రోజూ మానస సరోవరంలో ఉన్న సహస్ర కమలాలను కోసి శివుడికి, ఆయన అనుగ్రహం కోసం పూజ చేసే వాడు.

ఒక నాడు శివుడు విష్ణువుని పరీక్షించటం కోసం వేయి కమలాలలో ఒక దానిని తగ్గించాడు. విష్ణువు అది సహస్రనామ పూజాంతంలో చివరి నామం చదువుతూ శివుడి పాదాల పై ఉంచడానికి కమలం లేకపోవటం గమనించాడు. మరి వెళ్ళి ఇంకో కమలం తీసుకుని వద్దాము అంటే పూజ అయ్యేంతవరకు లేవటానికి వీలు లేదు.

అప్పుడు విష్ణుమూర్తి ఆ పూజని ఎలాగయిన పూర్తి చెయ్యాలి అనే భక్తి భావంతో తన కంటిని ఒక దానిని ఊడ పెరికి సహస్ర కమలంగా శివుడికి అర్పించి పూజ ముగించాడు.

ఆ అనన్య సామాన్యమయిన భక్తికి ఆ భోళా శంకరుడు సంతోషించి ప్రత్యక్షమయి వరం కోరుకోమని అన్నాడు. అప్పుడు విష్ణుమూర్తి "పరమశివా - దేవతలు రాక్షసుల బాధలను ఓర్చుకోలేకుండా ఉన్నారు. వారిని రక్షించు"అని కోరుకొన్నాడు.

అప్పుడు పరమ శివుడు ఆయనకి సుదర్శన చక్రం ప్రసాదించాడు. దానితో ఆయన , దేవతలకు రాక్షసుల బాధ వదిలించాడు.

అదర్రా పిల్లలూ సుదర్శన చక్ర కథ

Keywords: mAnasa sarOvaram, sahasra kamalam, sahasranAmam, sudarSana chakram, bhOLA SnkaruDu, Siva vishNu, sudarshana chakram

సుందోపసుందులు

  

పూర్వం సుందోపసుందులు అనే అన్నదమ్ములు బ్రహ్మ చేతిలో "ఎవరి చేతిలో చావకుండా" వరం పొంది తమ బలపరాక్రమాలతో చాలా రాజ్యాలు జయించి దేవతలని, ప్రజలని పీడిస్తూ పరిపాలన సాగిస్తూ ఉండేవాళ్ళు. వీళ్ళ బాధలు పడలేక, దేవతలు ప్రజలు శివుడికి మొరపెట్టుకుంటే, శివుడు వెళ్ళి విష్ణు మూర్తిని అడగమన్నాడు.

సరే వీళ్ళంతా కలిసి విష్ణుమూర్తి దగ్గరికి వెళ్ళి మొరపెట్టుకున్నారు. విష్ణుమూర్తి అభయం ఇచ్చాడు, వీళ్ళ సంగతి నేను చూస్తాను అని.

ఒక సారి సుందోపసుందులు వేటకోసం అడవికి వెళ్ళి, అలసిపోయి ఒక చోట విశ్రమించారు. అప్పుడు వారికి ఒక త్రిలోక సుందరి కనిపించింది. అప్పుడు వాళ్ళు ఇద్దరూ , ఆమె అందానికి ముగ్ధులై ఎవరికి వారు ఆమెను చేపట్టాలి అని ఉవ్విళ్ళూరసాగారు.

ఆ అతిలోక సుందరి ఎవరు ? మోహినీ రూపం ధరించిన మన విష్ణు మూర్తి అన్నమాట.

వీళ్ళు వెంటపడగా, మోహిని వారిని ఉద్దేశించి " సుందరులారా ! మీలో ఎవరో ఒకరినే నేను నా భర్తగా అంగీకరించగలను, మరి మీలో మీరు ఎవరు బలవంతులో తేల్చుకుని, అలా గెలిచిన వారే నన్ను చేబట్టాలి" అని అనగానే, సుందోపసుందులు పోట్లాడుకోవటం మొదలు పెట్టారు.

సుందుడు " నేను పెద్దవాడిని, కాబట్టి ఈమె నాకు రాణి కావలెను" అని, ఉపసుందుడు ఏమో "ముందుగా ఆమెను నేను చూసాను, కాబట్టి ఆమె నా సొత్తు" అని వాదనకి దిగి ఒకళ్ళనొకళ్ళు పొడుచుకుని చచ్చారు.

చూశారా పిల్లలూ, మన విష్ణు మూర్తి , అలా మోహినీ రూపంలో ప్రజలకు, దేవతలకు సుందోపసుందులనుండి విముక్తి కలిగించాడు అన్న మాట.

అప్పటినుంచి, లోకంలో దుర్మార్గులయిన అన్నదమ్ములు గాని, మిత్రులు గాని తమలో తామే పోట్లాడుకోవటం జరిగితే వారిని సుందోపసుందులు అనటం పరిపాటి అయ్యిందన్న మాట.

Keywords: Sundopasundulu, Mohini, Vishnu Murthy, Pillala Kathalu

www.maganti.org
Vamsi M Maganti
contact@maganti.org

ఉప పాండవులు

పిల్లలూ - పాండవులకి ఐదుగురు కుమారులు ఉన్నారు అని , వారిని ఉప పాండవులు అని పిలుస్తారు అని మీకు తెలుసా ?

వీరు అంతా , పాండవులకి ద్రౌపది వల్ల పుట్టిన కుమారులు. వాళ్ళ పేర్లు ఇప్పుడు చూద్దామా?

ధర్మరాజు కొడుకు - ప్రతివింధ్యుడు
భీముడి కొడుకు - శ్రుత సోముడు
అర్జునుడి కొడుకు - శ్రుత కీర్తి
నకులుడి కొడుకు - శతానీకుడు
సహదేవుడి కొడుకు - శ్రుత సేనుడు

దుర్యోధనుడు తొడలు విరిగి యుద్ధ రంగంలో పడి ఉండగా, అశ్వత్థామ అతడిని చూడటానికి వెళ్ళి, దుర్యోధనుడి దుస్థితి చూసి కళ్ళ నీళ్ళు పెట్టుకున్నాడు. అప్పుడు దుర్యోధనుడు పాండవ పుత్ర శేషం లేకుండా చెయ్యమని అశ్వత్థామని కోరగా, అశ్వత్థామ అర్ధరాత్రి పూట పాండవ శిబిరంలోకి వెళ్ళి ఈ ఉప పాండవులందరిని హత మార్చాడు.

అదర్రా పిల్లలూ ఉపపాండవుల కథ

Keywords: upapAnDavulu, upa pAnDavulu, dharma rAju, prati vindhyuDu, bhImuDu , Sruta sOmuDu, arjunuDu, Sruta kIrti, nakuluDu , SatAnIkuDu, sahadEvuDu, Sruta sEnuDu, draupadi, aSwathAma